ఐటెం-4

27–05–2020,

అమరావతి.

- సీఎం క్యాంపు కార్యాలయంలో మన పాలన మీ సూచన మేధోమథనం కార్యక్రమం.
- *మూడో రోజు కార్యక్రమంలో భాగంగా విద్యారంగంపై నిపుణులు, విద్యార్థులు, తల్లిదండ్రులుతో ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ ముఖాముఖి.

**ఎం.రాజేశ్వరి, ఐదోతరగతి, కోలవెన్ని , కృష్ణా జిల్లా.**

సీఎం జగన్ మామయ్య గారికి నమస్కారం..జగనన్న గోరు ముద్ద గురించి చెపుతున్నాను. ఇదివరకు ఒకటి రెండు కూరలే పెట్టేవారు.ఇప్పుడు ఎన్నో రకాల కూరలు, వారానికి ఐదు గుడ్లు, మూడు చిక్కీలు స్వీట్ పొంగల్, పాయసం, పులిహోర, ఎగ్‌కర్రీ,సాంబారు, ఆలూకుర్మా, తోటకూర పప్పు ఇవన్నీ పెడుతున్నారు.ఎంతో ఇష్టంగా తింటున్నాం, మా అన్నయ్య జెడ్పీ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. మా అన్నయ్య కూడా స్కూల్లోనే తింటున్నాడు, మా ఫ్రెండ్స్ మేం అంతా ఎంతో ఇష్టంగా తింటున్నాం. ఆరోగ్యంగా ఉంటున్నాం.ఇవన్నీ పెట్టించినందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి థాంక్స్ చెప్పుకుంటున్నాం.

**జరీనా, పేరెంట్, గుంటూరు**

పదిసంవత్సరాల క్రితం మా పిల్లలను ఇంగ్లిషు మీడియంలో చేర్చితే మార్కెట్‌కి వెళ్లి వచ్చేలోపు ఇంట్లో ఉండేవాళ్లు. ఇప్పుడు హాయిగా చదువుకుంటున్నారు. ఈ సంవత్సరం గవర్నమెంటు స్కూళ్లో చేర్పించాను, బాగా చదువుతున్నారు.ఇప్పుడు ఇంగ్లిషు పెట్టారు, అప్పుడు ఇంగ్లిషు మీడియం లేదు. అమ్మఒడి డబ్బులు నాకు పడ్డాయి. అవసరాలకు బాగా ఉపయోగపడ్డాయి. డ్వాక్రా డబ్బులు కూడా పడ్డాయి.నాకు ఇళ్లు కూడా వచ్చిందని వాలంటీరు ఫోన్ చేశారు.

మా అత్తయ్యకు పింఛన్ వస్తుంది. నేను స్కూల్లో కుకింగ్ హెల్ఫర్ గా పనిచేస్తాను. మొన్నటి దాకా పిల్లలకు ఒట్టి సాంబారు పోసేదాన్ని, ఈ సంవత్సమే నేను కూడా మీరు ఎన్నికల్లో ఎలా గెలిచారో అలాగే జాబులో చేరాను. మీరు రావాలి మా కష్టం తీర్చాలని కోరుకున్నాం.ఇప్పుడు స్కూల్లో చిక్కీ అది పెడుతున్నాం పిల్లలు బాగా తింటున్నారు, థాంక్స్ ఆంటీ అంటున్నారు. నలుగురు పిల్లలు నాకు, నలుగురూ గవర్నమెంట్ బడిలోనే తింటారు. నలుగురు పిల్లలతో ఇబ్బందిగా ఉంది సార్, కాస్తా లోన్ ఇప్పిస్తే బండి కొనుక్కుంటాం.

**కే ఎస్ ఆర్ వి శాస్త్రి, ఉపాధ్యాయుడు, బుట్టాయగూడెం, పశ్చిమగోదావరి.**

మీ ముందు ఓ సాధారణ ఉపాధ్యాయుడు ఇలా మాట్లాడే అవకాశం రావడం నా అదృష్టం.యావత్ భారత్ దేశం ఇవాళ ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది.మీరు చేసిన సుదీర్ఘ పాదయాత్రలో తల్లులు చెప్పిన విషయాలను అన్ని నెరవేరుస్తున్నారు.తెలుగు సంవత్సరాల్లో ఇది శార్వరి నామ సంవత్సరం అయితే విద్యాశాఖ పక్షాన అయితే మేం దీన్ని విద్యా సంవత్సరంగా భావిస్తున్నాం.నవకాయ పిండివంటల్లో ఏది బాగుందంటే ఏలా చెప్పలేమో.. మీరు ప్రవేశపెట్టిన నవరత్నాలు కూడా అలాంటి పథకాలేవీటిలో అమ్మఒడి ప్రధానమైన అస్త్రం. పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో మాట్లాడుతూ తల్లులు ఈ ఏడాది సంక్రాంతి మాకు 14వ తేదీన కాదు 9 వ తేదీనే వచ్చిందని చెపుతూ వారి ఆనందాన్ని మాటల్లో చెప్పలేం.జగనన్న విద్యా కానుక ద్వారా రేపు రాబోయే విద్యాసంవత్సంలో కిట్ చాలా మంచి పథకం.ఏజెన్సీలో పుస్తకాలే కాదు, కాళ్లకు కనీసం చెప్పులు లేని పేద విద్యార్థులను చూశాం... అలాంటి పేద పిల్లలందరికీ కూడా ఈ కిట్ ఎంతో ఉపయోగపతుంది. ఇలాంటి మంచి కార్యక్రమం చేసినందుకు మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**కె.సరిత, పేరెంట్.**

అన్నా, నాకు ముగ్గురు ఆడపిల్లలు, కన్నది మేమే అయినా వారిని ఒక మేనమామలా ఆదుకుంటున్నందుకు మీకు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాం అన్నా... నాన్నగారి పాలనలో ఎంత బాగుందో మీరు కూడా అలానే చేస్తున్నారు.

అమ్మఒడి రాగానే పోస్టాఫీసులో సుకన్య పథకం కింద ఇద్దరికీ చెరొక ఐదువేల రూపాయల వేసి, మా ముగ్గురు ఆడపిల్లలకు ఐదువేల రూపాయలతో సంక్రాంతి పండగకు బట్టలు కొనుక్కున్నాం.పేదవారి ఇంట్లో నాన్న గారి ఫోటోమాత్రమే, కాదు మా గుండెల్లో మీ ఫోటో కలకాలం నిల్చిపోతుంది. పిల్లకు గోరుముద్దులు పెడుతూ చందమామ కథలు చెప్పేవాళ్లం ఇప్పుడు తరతరాలకూ మీ పేరు చెప్పుకుంటాంమా ఆయుస్సు కూడా పోసుకుని నిండు నూరేళ్లు చిరంజీవివై మీరు వర్ధిల్లాలి.

*ఉపేందర్ రెడ్డి, నిపుణుడు, ఆడ్వైజర్,అడ్మనిస్ట్రేటివ్ స్టాఫ్  కాలేజీ ఆఫ్ ఇండియా.*

మీ స్పీచ్ విన్నంక ఎడ్యుకేషన్ మీద మీకు ఎంత క్లారిటీ ఉందో నాకు అర్థమైంది. విద్యాశాఖ అంశాలపై సాధారణంగా కమిషనర్, సెక్రటరీ కాకుంటే మంత్రి గారు రివ్యూ చేస్తారు.. కానీ ఒక సీఎం ఇంత క్లారిటీగా రివ్యూ చేయడం నా సర్వీసులో చూడలేదు. అద్భుతం.మీరు చెప్పిన రిఫార్మ్స్ ... అన్ని అంశాల్లో చేయడం గ్రేట్. మన బడ్జెట్ మీరు విద్యాశాఖకు కేటాయించిన ఖర్చు  చూస్తుంటే వేరే ఏ యూరోపియన్ కంట్రీస్‌లో కూడా ఇంత ఖర్చు పెట్టడం లేదు. ఏదేమైనా పర్వాలేదు నా ప్రజల కోసం ఇది చేస్తాననే సంకల్పం మీరు తీసుకున్నారు. అదీ కరుణతో కూడిన సంకల్పం చాలా గొప్పది, గాడ్ బ్లెస్ యూ.పిల్లల లెర్నింగ్ అవుట్‌కమ్స్ మీద కూడా పనిచేయాలి. ప్రపంచ మొత్తంలో ఫోకస్ విద్య మీదే ఉంది. పీసా అని (ప్రోగ్రాం ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ) వాళ్లు దేశాల్లో పరీక్ష పెట్టి 15 యేళ్ల పిల్లలకు పరీక్ష పెట్టి ఏ దేశంలో పిల్లలు ఎడ్యుకేషన్ లెవల్స్ ఎలా ఉన్నాయో చూస్తున్నారు. ఏ దేశం ముందుందో దానికి కారణాలేంటో విశ్లేషిస్తారు. వారి అనాలసిస్‌లో తేలిన మొదటి అంశం ద క్వాలిటీ ఆఫ్ టీచర్. రిక్రూట్‌మెంట్ ప్రొసీజర్స్ మీదే దృష్టి పెట్టారు. ఒక టీచర్ తన కింద ముప్పై జనరేషన్స్‌ను చూస్తాడు. కాబట్టి టీచర్ల ఎంపికలో మార్పులు చేయాలి. అప్పుడే ఫలితాలు సాధించగలుగుతాం. వారి ఫెర్ఫా ్మెన్స్ కూడా పరీక్షించాలి. ఒక స్కూల్ సెంటర్‌గా పెట్టి 15–20 స్కూళ్లను దానికి అటాచ్ చేసి స్కూల్ కాంప్లెక్స్ పెట్టి వారికి అకడమిక్ పవర్స్ డీ సెంట్రైజ్ చేయాలి. డైట్ కాలేజీలను బలోపేతం చేయాలి.కేరళా తరహాలో ఎడ్యుకేషన్‌కు ఒక ఛానెల్ కూడా తీసుకువస్తే బాగుంటుంది. అప్పర్ ప్రైమరీ స్కూళ్ల నిర్వహణ అవసరం లేదు, ప్రైమరీ స్కూళ్లు, ఆ తర్వాత నేరుగా హైస్కూళ్లు ఉంటే సరిపోతుంది.

**కే.ఎన్.సత్యన్నారాయణ, డైరెక్టర్, ఐఐటి, తిరుపతి.**

విద్యాసంస్థల పరంగా 16 స్టేట్ యూనివర్సిటీస్, 5 డీమ్డ్ యూనివర్సిటీస్, 5 ప్రైవేటు యూనివర్సిటీస్ఉన్నాయి. 14 సెంట్రల్లీ ఫండడ్ ఇనిస్టిట్యూషన్స్ ఉన్నాయి. ఏ రాష్ట్రంలో ఇన్ని సంస్థలు లేవు. దీన్నుంచి మనం ఎలా అడ్వాంటేజ్ తీసుకోవాలో చూస్తే... ఇంజనీరింగ్ కాలేజీలు 1 లక్షా 40వేల విద్యార్థులను ప్రొడ్యూస్ చేస్తున్నాయి. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో మన రాష్ట్రంలో 32.4 శాతం ఉంటే, జాతీయ సగటు 26.3 ఉంది. కానీ 2030 నాటికి టార్గెట్ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 50 శాతం పెట్టుకున్నాం. దీన్ని చేరుకోవాలంటే ప్రస్తుతం 40 శాతం ఖాళీలున్నాయి. ప్రస్తుతం క్రియేట్ చేసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సరైన రీతిలో ఉపయోగించుకోవడంతో పాటు దాన్ని పెంచుకోవాలి. కొత్త సంస్థలను స్థాపించాలంటే పెద్ద ఎత్తున పెట్టుబడి, భూమి అన్నీ అవసరమవుతాయి. మనం అమెరికాలో చూస్తే సగటున ఒక్కో యూనివర్సిటీలో 30–40 వేల మంది విద్యార్థులుంటారు. అందువల్లో కొత్త సంస్థలను నెలకొల్పడం కంటే మనం ఉన్నవాటిని అభివృద్ధి చేసుకుని, అప్‌గ్రేడ్ చేసుకోవడం మంచిది. మన సంస్థల్లో ఒక ఇంజనీర్‌ను ప్రొడ్యూస్ చేస్తే... సమాంతరంగా ముగ్గురు నలుగురు పాలిటెక్నిక్ కాండిడేట్స్‌ను కూడా ప్రొడ్యూస్ చేయాలి. అగ్రిసెక్టార్ తయారీ రంగంలో స్మాల్ స్కిల్డ్ వర్కర్స్ కావాలి. వీరు ఐటిఐ, పాలిటెక్నిక్‌ల నుంచి వస్తారు. మీరు స్కిల్డ్ యూనివర్సిటీలు ప్రారంభిస్తున్నారు కాబట్టి, వీటి మీద దృష్టి పెట్టాలి.అన్నింటికంటే ముఖ్యమైనది క్వాలిటీ ఆఫ్ యూనివర్సిటీస్... మనకున్న 16 స్టేట్ యూనివర్సిటీల్లో ఆంధ్రా యూనివర్సిటీ, ఎస్వీ యూనివర్సిటీ మాత్రేమే ఏఏఏ, ఏ ప్లస్ ప్లస్, ఎన్ఏసీ అక్రిడేసిన్ వంటివి ఉన్నాయి. నేషనల్ ర్యాంకింగ్‌లో చూస్తే ఆంధ్రా యూనివర్సిటీ మాత్రమే ఎన్ఐఆర్ఎఫ్‌లో 16 వ ర్యాంకులో ఉంది. ఎస్వీ యూనివర్సిటీ 48.. మిగిలిన వంద పైనే ఉన్నాయి. కాబట్టి విశ్వవిద్యాలయాల స్థాయిలో నాణ్యత పెంచాలి. కనీసం 5 విశ్వవిద్యాలయాలను జాతీయ స్థాయిలో మొదటి 50 ర్యాంకుల్లోపు ఉండేలా చూడాలి. అప్పుడే మనం దేశానికి ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతాం. ఏదేమైనా భవిష్యత్తులో విద్యారంగంలో మరిన్ని మార్పులు రాబోతున్నాయి.

**రామ్‌మోహన్, సెకండరీ గ్రేడ్ టీచర్, వైయస్సార్ నగర్,నెల్లూరు.**

జగన్ నామ సంవత్సర శుభాకాంక్షలు. రెండు సంవత్సరాలు క్రితం మా పాఠశాలలో 16 మంది విద్యార్థులు ఉండేవారు. జగనన్న అమ్మఒడి కారణంగా మా విద్యార్థుల సంఖ్య 165 కు పెరిగింది. ఇప్పుడే నవశకం మొదలైంది.పేదవాళ్లను ఉన్నత స్థితికి చేర్చే క్రమంలో మీరు బోయీలుగా పనిచేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ముందు మా విద్యార్థులను, తల్లిదండ్రులను మీ తరుపున సీఎం గారికి ఏం చెప్పమంటారంటే... మా బ్రతుకుల్లో కొత్త దేవుడు ఉదయించాడని చెప్పమన్నారు. ఆ చదవులయ్యే మాకు ఎప్పటికీ సీఎంగా ఉండాలని చెప్పారు.

పి.స్రవంతి అనే స్టూడెంట్ అయితే మా మామయ్య గాడ్ ఆఫ్ ఇంగ్లిషు అని చెప్పింది.రాష్ట్ర వ్యాప్తంగా 96.17 శాతం విద్యార్థుల తల్లిదండ్రులు ఇంగ్లిషు మీడియం కోరుకుంటున్నారు. ఇది కేవలం అంకెలు కాదు... లక్షల విద్యార్థుల కలలు. ఇలాంటి పిల్లల ఆశలను, కలలను సాకారం చేసే పనిలో పాలుపంచుకుంటున్నందుకు గర్వంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు.

**చంద్రిక, విద్యార్థిని, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి, విజయవాడ.**

నమ్మకానికి అమ్మలా, పోషణలో నాన్నలా వీరిద్దరినీ కలిసి చెలిసగమై అచ్చమైన స్వచ్ఛమైన అన్నలా, మా హృదయస్పందకు ప్రతిరూపమై, ఆంధ్రా అభ్యున్నతియే ధ్యేయమై మీరు ప్రతీ ఆంధ్ర గడపను పలికించారు. మా కష్టాలను బాధలను, సమస్యలను స్వయంగా చూసి నేనున్నానంటూ, నేనొస్తానంటూ మీరు భరోసా ఇచ్చారు. సీఎం సార్ నవరత్నాలు పేరుతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు పొందాం. వసతి దీవెన ద్వారా నేరుగా మా తల్లుల ఖాతాల్లోకి డబ్బులు జమచేయడం చాలా గొప్ప విషయం. దిశా చట్టాన్ని తీసుకొచ్చారు. కోవిడ్ టైంలో కూడా మాకు డిజిటల్ క్లాసెస్ చెప్పించారు. మేమిద్దరం ఆడపిల్లలం మా తల్లిదండ్రులకు.. గతంలో బాధపడేవారు. ఆయనకు యాక్సిడెంట్ అయినప్పుడు ఆరోగ్యశ్రీ ద్వారా మా నాన్న గారిని బ్రతికించుకున్నాం. మేం బ్రతికున్నంతవరకూ వైయస్ రాజÔ౦ ఖర్ రెడ్డి గారికి జీవితాంతం రుణపడి ఉంటాం. ఇప్పుడు మీ పాలనలో మా నాన్నగారికి వికలాంగుల పింఛన్ వస్తుంది. నేను ధైర్యంగా

చెప్పగలనుమీ పాలనలో మంచి ఉద్యోగం సంపాదించుకుని మా పేరెంట్స్‌ను అబ్బాయికంటే బాగా చూసుకోగలనన్న నమ్మకం వచ్చింది. స్కిల్ డవలస్‌మెంట్ కోర్సులు, ఒకేషనల్ కోర్సుల్లో ట్రైనింగ్ సెంటర్లు పెడితే డిగ్రీ, పీజీలు అయినవెంటనే ఎంఎస్‌ఎంఈలగా మారే అవకాశం ఉంటుంది. దీనివల్ల నిరుద్యోగం తగ్గుతుంది. మాకే దైనా కావాలంటే దేవుడా మాకిది కావాలని అడుగుతాం కానీ దేవుడే మీ రూపంలో దిగివచ్చి మీకేం కావాలని అడుగుతున్నాం. మా అన్న జగనన్న సీఎం అని చెప్పుకుంటాం. నేనే కాదు ఆంధ్రరాష్ట్రంలో అందరూ అలాగే అనుకుంటున్నారు. నేను బాగా చదువుకుని మీ హయాంలో మీ దగ్గర మినిస్టర్‌గా పనిచేయాలని కోరిక. కచ్చితంగా మినిస్టర్ అవుతాను సార్. మీరు అవకాశం ఇస్తే కచ్చితంగా చేస్తాను. మీ స్మైల్ పాజిటివ్ ఎనర్జీ. మీ పాదయాత్రలో మీరు మా ఊరు వచ్చారు.

**నాగ లావణ్య, ఆర్జీయూకేటీ, విద్యార్ధిని,నూజివీడు.**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిగారు గ్రామీణప్రాంతాల్లో విద్యార్ధుల కోసం ఆర్జీయూకేటీలను ప్రారంభించారు. మిడిల్ క్లాస్ నుంచి వచ్చిన ఒక స్టూడెంట్ మంచి స్కిల్స్ సంపాదించుకుని ఒక ఎంఎన్‌సీలో ఉద్యోగం సంపాదించుకుంటున్నారంటే కారణం ఆర్జీయూకేటీలు. ఆర్జీయూకేటీని స్ధాపించిన డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడి గారికి మా హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలుపుకుంటున్నాం. మీ నాన్నగారు ఒక అఢుగు ముందుకేసి ఆర్జీయూకేటీలను స్ధాపిస్తే మీరు రెండు అడుగులు ముందుకేసి ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లిషు మీడియం ప్రవేశపెట్టారు. మీకు ధన్యవాదములు.

**కె.గౌతం, పదోతరగతి, జిల్లాపరిషత్ హైస్కూల్, నిడమానూరు.**

ఇంగ్లిషు మీడియంను ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశపెట్టినందుకు ధన్యవాదములు. ఇంగ్లిషు గ్లోబెల్ లాంగ్వేజ్, అది నేర్చుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. ఇంగ్లిషు నేర్చుకోవడం ద్వారా ప్రపంచంలోనే అత్యుత్తమ యూనివర్శిటీలైన ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, కేంబ్రిడ్‌జ్‌లలో మనం చదువుకునే అవకాశం ఉంది. మాతృభాష కంటితో పోల్చితే ఇంగ్లిషు కళ్లజోడు వంటిది.. .దీని సహాయంలో మరింత చూడగలగుతాం. అంటే మరింత అభివృద్ధి చెందుతాం. ఇంగ్లీషు నేర్చుకోవడం వల్ల మాలాంటి బడుగు, బలహీనవర్గాల నుంచి వచ్చే విద్యార్ధులు

కార్పోరేట్ స్కూళ్లకు పోటీగా తయారవుతాం. ఎన్ని ఆటంకాలు వచ్చినా మా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు ప్రవేశపెట్టారు. మా జీవితాల్లో వెలుగునింపారు. మా మేనమామగా మీరు మా పక్కనుంటే గెలుపు మాదే.

**టి.ప్రకాష్, పేరెంట్, పెనుమలూరు,కృష్ణా జిల్లా**

నాడు–నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్లలో మంచి మార్పులతో పేదలకు మంచి మేలు చేసారు. అమ్మఒడి పథకం మా జీవితాల్లో చాలా మేలు చేసింది. అంతకముందు అక్షరాభ్యాసాల్లో అమ్మ అని రాసేవారు ఇప్పుడు అన్న అని రాస్తున్నారు. మా పేదల జీవితాలను బాగుచేసేందుకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇంగ్లిషు మీడియం ప్రవేశపెట్టినందుకు మా పేరెంట్స్ కమిటీల తరపున ధన్యవాదములు. మేం మీకు అండగా ఉన్నాం.